01ATP07F_01ATP07F.qxd 07-12-2023 PM 11:08 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 08 డిసెంబర్ 2023 పేజీలు : 04


# ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కలిసి పనిచేద్దాం..!

- వంద రోజులు కూడా గడువులేదు..నిత్యం ప్రజల్లో ఉండండి
- ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్
- ఉరవకొండ బూత్‌స్థాయి ఏజెంట్లు, నాయకులతో సమావేశం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

2024లో జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా అందరం కలిసి పనిచేద్దామని ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యా వుల కేశవ్ పిలుపునిచ్చారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం టీడీపీ ఉరవకొండ క్లస్టర్‌లోని బూత్ స్థాయి ఏజెంట్లు, నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మాట్లాడు తూ సార్వత్రిక ఎన్నికలకు వంద రోజులు కూడా గడువు లేదని నాయ కులు, కార్యకర్తలు నిత్యం ప్రజల్లోఉండి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాల న్నారు. ఇంటిం టికీ వెళ్లి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చేపట్టబోయే మహాశక్తి, ఆడబిడ్డనిధి, తల్లికివందనం, అన్నదా త, యువగళం కార్యక్రమాల గూర్చి సవివరించాల న్నారు. అదేక్రమంలో పోలింగ్ బూత్‌ల వారిగా ఓటర్ల జాబితాపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. అధికార పార్టీనాయకులు కుట్రలు చేసి తెలుగుదేశంపార్టీ మద్దతుదారుల ఓట్లు తొలగించడానికి అధికారులతో నోటీసులు ఇప్పిం చారని ఇష్టారాజ్యంగా ఓట్లు తొలగించకుండా గట్టి నిఘా ఉంచాలన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రేగటినాగరాజు, మండల అధ్యక్షులు ఎన్.విజయ్‌భాస్కర్, కార్యదర్శిమోపిడి గోవిందు, పట్టణ అధ్యక్షులు మాదినేని రామాంజినేయులు, ఇరిగేషన్ బోర్డు మాజీడైరెక్టర్‌దేవినేని పురుషోత్తం, మాజీ ఎంపీపీ వి.సుంకరత్నమ్మ, మాజీ ఎంపీపీ పి.రాజేష్, నాయకులు యేళ్ళ తిమ్మప్ప, యం.రామాంజినేయులు, చందా రాము, రహం తుల్లా, యం.రాజు తదితరులు పాల్గొన్నారు.



హాజరైన బూత్ ఏజెంట్లు, ముఖ్య నాయకులు

# సామాజిక న్యాయం జగనన్నతోనే సాధ్యం

- ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక విప్లవానికి నాందిపలికింది జగనన్నే
- మంత్రి గుమ్మనూరు జయరామ్
- మనకోసం.. మన పిల్లల భవిష్యత్తు కోసం జగనన్ననే గెలిపించుకోవాలి ఎంపి నందిగాం సురేష్
- అణగారిన వర్గాలపై అంతులేని ప్రేమచూపే నాయకుడు జగనన్న



బస్సు యాత్ర సబలో మాట్లాడుతున్న మంత్రి గుమ్మనూరు జయరామ్

**మడకశిర టౌన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

మడకశిర పట్టణంలో అమరాపురం సర్కిల్‌లో గురువారం జరిగిన బిసి సాధికారిక బస్సు యాత్రకు నియోజకవర్గంలోని ప్రజలు మహిళలు తరలివచ్చి బస్సు యాత్రను పండుగ వాతావరణంలా మార్చారు. ఇసుకేస్తే రాలనంత జనం ఎండలో సైతం నిలబడి నాయకుల ప్రసంగాలను విన్నారు.

ఈ సందర్భంగా మంత్రి గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ.. రాష్ట్రంలో సామాజిక విప్లవానికి నాంది పలికిన వ్యక్తిగా జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారన్నారు. సామాజిక న్యాయం నినాదం కాదు అమలు చేయాల్సి న విధానమని అధికారంలోకి వచ్చిన మొదటి రోజూ జగనన్న చెప్పారని దానికి అనుగుణంగానే కనీవిని ఎరుగని రీతిలో నవరత్నాల్లోని సంక్షేమ పథకాల ద్వారా పేదల ఖాతాల్లోకి రూ.2.40 లక్షల కోట్లను డిబిటి ద్వారా జమ చేశారు. ఇందులో 75 శాతం ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకే చేరాయి. 30 లక్షల మందికిపైగా ఇంటి స్థలాలను ఇచ్చి పక్కా గృహాలను కడుతూ, పేదల సొంతింటి కలను సాకారం చ ేస్తున్న మహనీయుడు సీఎం జగన్ ఒక్కరేనని కీర్తించారు.

ఒకటో తేదీ ఉదయాన గడపల దగ్గరే పింఛన్లు అందిస్తూ, అవ్వాతాతల మొహాల్లో వెలుగులు నింపుతున్నారు. ఎంపి నందిగాం సురేష్ మాట్లాడుతూ.. 25 మంది మంత్రి వర్గంలో సామాజిక న్యాయాన్ని ఎలా చేయాలో దేశానికి చాటి చెప్పిన ఘనుడు జగన్ అన్నారు. ఐదుగురు డిప్యూటీ సీఎంలను నియమిస్తే, నలుగురు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాల వ ారేకావడం హర్షించ దగ్గ విషయం. 2022 మంత్రి వర్గ పునర్ వ్యవస్థీకరణలో ఆ వర్గాలకు చెందిన వారికి ఏకంగా 17 పదవులిచ్చారు. ఎవరు మనకు ధైర్యాన్ని ఇస్తారో ఎవరు మనకు మంచి చేస్తారో ఆలోచించి సరైన నిర్ణయాలు తీసుకొని ఓటు వేయాలని సూచించారు. మనకు సాధికారత ఇచ్చిన జగనన్నకు మనం తిరిగి అధికారం ఇవ్వాలన్నారు. మడకశిర అబ్జర్వర్ పోకల అశోక్‌బాబు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ అంటూ వారి సంక్షేమానికి ఎంతో కృసి చేస్తున్నారన్నారు. అట్టడుగువర్గాల పిల్లల కోసం, పేద పిల్లల కోసం వారి ప్రాథమిక విద్య నుంచే లబ్ది చేకూరేలా సంక్షేమ పథకాలు తీసుకొచ్చారన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను నాడు-నేడు ద్వారా కార్పోరేషన్ స్కూళ్ల స్థాయికి అభివృద్ధి చేశారన్నారు. ఇంగ్లీష్ మీడియం బోధనను ప్రవేశ పెట్టి, అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన పథకాల ద్వారా నాణ్యమైన విద్యను అందించారు. అభివృద్ధి, సంక్షేమం విషయంలో జగనన్నతో పోటీ పడే వారే లేరన్నారు. భవిష్యత్తులో రారన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి శంకర్‌నారాయణ, ఎంఎల్‌ఏ తిప్పేస్వామి, ఎ ంపిలు గోరంట్ల మాధవ్, హిందూపురం సమన్వయకర్త దీపిక, ఎమ్మెల్సీ మంగమ్మ, జడ్పి ఛైర్మన్ గిరిజమ్మ, బోయ వక్కలిగ కార్పోరేషన్ ఛైర్మన్‌లు పొగాకు రామచంద్ర, నళిని, రంగే గౌడ్ నియోజకవర్గంలోని ఎంపిపిలు, జడ్పిటిసిలు, కన్వీనర్లు సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా పోస్టింగులన్నీ అవాస్తవాలే

- పామిడిలో ఎంపీపీ, జడ్పీటీసీలకు సముచిత స్థానం వారి బాధ్యత మరింత పెరిగింది
- 9న గుంతకల్లు సామాజిక సాధికారిత బస్సుయాత్రను జయప్రదం చేయండి
- విలేఖరుల సమావేశంలో గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి.

**పామిడి, డిసెంబర్ 07 ప్రభాతవార్త**

ఎంపీపీ, జడ్పీటీసీ, వైస్‌ఎంపీపీలపై ఇటీవల సోషల్ మీడియా, వాట్సాఫ్ గ్రూపుల్లో వచ్చిన పోస్టింగులు అన్నీ అవాస్తవాలే అని వాటికి పార్టీకి ఏమాత్రం సంబంధం లేదని ఎవ్వరూ నమ్మవద్దని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రా మిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని వైసీపీ కార్యాలయం నందు గురువారం గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంక ట్రామిరెడ్డి విలేఖరుల సమావేశాన్ని నిర్వహిం చారు. 'ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు' కార్యక్రమా లకు సంబందించి పట్టణంలో జరుగుతున్న సమావేశాల్లో పామిడిలో ఎంపీపీ, జడ్పీటీసీ, వైస్‌ఎం పీపీలకు ఏంపని వారికి ఇక్కడేమి సంబందం పార్టీ వార్డు ఇన్‌చార్జ్ లు, సచివా లయ కన్వీనర్లే ముఖ్యం అంటూ కొంతమంది వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియాలో పోస్టుంగ్‌లు పెట్టడం బాధాకరం అన్నారు. ఎక్కడైనా ప్రజాప్రతి నిధులకు సముచిత స్థానం ఉంటుందని ప్రస్తుత నేపద్యంలో పామిడి నగరపంచాయతీ నుండి గ్రామపంచాయతీగా రూపుది ద్దుకున్న విష యం అందరికీ తెలిసిందే అని అందువల్ల రూరల్ ప్రాంతాలతో పాటు పట్టణానికి కూడా ఎంపీపీ, జడ్పీటీసీ, వైస్‌ఎంపీపీలు ప్రజాప్రతినిధులే అంటూ పట్టణ అభివృద్ధి ప్రజాభ్యున్నతికి కృషి చేయటంలో వారి బాద్యత మరింత పెరగిందని తెలియజేశారు. ఎంపీపీ, జడ్పీటీసీ, వైస్‌ఎంపీపీ లు, పార్టీ కన్వీనర్లు, వార్డు ఇన్‌చార్జ్‌లు, సచివాలయ కన్వీనర్లు అందరూ కలిసిక ట్టుగా ముందుకెళ్ళాలని ఆదేశించారు. ఈనెల 9న గుంతకల్లు పట్టణంలో జరుగనున్న సామాజిక సాధికారిత బస్సు యాత్రను జ యప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలోని అన్నివర్గా లకు ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందిస్తున ్న ఘనత ముఖ్యమ ంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుం దన్నారు. అటు పార్టీ ఇటు ప్రభు త్వంలో ఎస్సీ, ఎస్టీ, బిసిలకు స ముచిత స్థానాన్ని కల్పిస్తూనే కు లాల వారిగా కార్పోరేషన్లను నెలకొల్పి ఆయా వర్గాల ఆర్థికాభివృద్ధికి తోడ్పా టును అందిస్తున్నారని తెలి యజేశారు. సామాజిక సాధికారిత బస్సు యా త్రకు పెద్ద ఎత్తున తరలివచ్చి రాబోవు ఎన్నికల్లో వైసీపీ గెలుపు ఖాయ మన్న సత్తాను చాటిచె ప్పాలని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి కోరారు. విలేఖ రుల సమావేశంలో రూరల్ పట్టణ కన్వీనర్లు పాళ్యం నారాయణరెడ్డి, జోజోడే కుమార్, ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, గుత్తి మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మెన్ పెమ్మక చెన్నకేశ వరెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి, జేసిఎస్ ఇన్‌చార్జ్ ఎన్నారై కుమార్‌రెడ్డి, బిసి కార్పోరేషన్ డైరెక్టర్ అడ్వకేట్ దత్తు, సీనియర్ నాయకులు చుక్కలూరు రామ కృష్ణారెడ్డి, జానకిరా మిరెడ్డి, చుక్కలూరు దిలీఫ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారత ఎన్నికల కమీషన్ నియమ నిబంధనల మేరకే విధులు నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**శ్రీసత్యసాయిజిల్లా, డిసెంబర్ 07, ప్రభాతవార్త ప్రతినిధి:**

భారత ఎన్నికల కమీషన్ నియమనిబంధనల మేరకు ఎన్నికల సమయంలో సెక్టర్ ఆఫీసర్లు, పోలీస్ సెక్టార్ ఆఫీసర్లు సమన్వయంతో తమతమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సూచించారు. గురు వారం పుట్టపర్తి మండల పరిధిలోని బ్రాహ్మణ పల్లిలో ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలు నందు సాధార ణ ఎన్నికల నిర్వహణలో భాగంగా సెక్టర్ ఆఫీసర్లు,పోలీస్ సెక్టర్ ఆఫీసర్లకు శిక్షణ తరగతుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, ఎఎస్‌పి విష్ణు, డిఆర్‌ఓ కొండయ్య, డిఎస్‌పిలు పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, ఇతర ఆర్‌డిఓలు, మున్సిపల్ కమీషనర్లు, సిఐలు ఇతర పోలీస్ అధికారులు వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు ఉద్యోగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సాధారణ ఎన్నికలు 2024లో జరగనున్న నేపథ్యంలో ముందస్తుగా సెక్టార్ ఆఫీసర్లు, సెక్టార్ పోలీస్ ఆఫీసర్లకు ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించిన అంశాలపై నేడు శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రంలో తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, పోలీస్ బందోబస్తు, ఇతర ఏర్పాట్లపై ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని, కేవలం పోలీస్ యంత్రాంగంతోనే విధినిర్వహణపూర్తి కాదని, ముఖ్యంగా ఎన్నికల కమీషన్ ద్వారా నోటిఫికేషన్ జారీ అయినప్పటి నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తి స్థాయిలో ముగిసేవరకు సెక్టార్ ఆఫీసర్ల పాత్ర ఎంతో ముఖ్యమైనదన్నారు. ప్రస్తుతం మన జిల్లాలో 6 నియోజకవర్గాల పరిధిలో 32 మండలాల్లో 1516 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల నియమావళిలోని ప్రతిఅంశా న్ని క్షుణ్ణంగా చదివి అవగాహన చేసుకోవాల న్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు సెక్టర్ ఆఫీసర్లకు మెజిస్ట్రేట్ అధికారాలు ఉంటాయని, విధినిర్వహణలో ఏవైనా విఘాతం కలిగించే సమస్యలు వస్తే మెజిస్ట్రేట్ అధికారాలను వినియోగించాలన్నారు. ఎన్నికల సమయంలో సమస్యలు సృష్టించే వ్యక్తులను ముందస్తుగా గుర్తించాలని, ఒక్కొక్క సెక్టార్ పరిధిలో 10 నుండి 12 పోలింగ్ స్టేషన్‌లు ఉంటాయన్నారు. అందువల్ల శుక్రవారం నుండే 5 రోజులపాటు ముందస్తు చర్యలు చేపట్టే విధంగా ఆయా మండలాలకు సంబంధించిన పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల నిర్వహణలో ప్రిసైడింగ్,అసిస్టెంట్ ప్రిసైడింగ్‌లకు తగినంత సహకారం అందించాలని, మరీ ముఖ్యంగా పోలింగ్ కేంద్రాల్లో గతంలో కంటే ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సహకారాలు అందిపుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఎఎస్‌పి ఎస్.విష్ణు మాట్లాడుతూ, సెక్టర్ ఆఫీసర్లు, పోలీస్ సెక్టార్ ఆఫీసర్లు తమకు కేటాయించిన విధులను అంకితభావంతో నిర్వర్తించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరం మేరకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఓటింగ్ రోజున ఆయా పోలింగ్ కేంద్రాల పనితీరుపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి ఓటింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని, భారత ఎన్నికల కమీషన్ నియమనిబంధనలను తూ.చ.తప్పకుండా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ కొండయ్య, ఎన్నికల విభాగం తహశీల్దార్లు మైనుద్దీన్, నరసింహులు, ఎంఇఓలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముస్లీం మైనార్టీల సంక్షేమానికి జగన్ పెద్దపీట

-మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, ఉర్దూ అకాడమీ ఛైర్మెన్ నదీమ్ అహమ్మద్

-పట్టణ శివారులోని మదరసాలో అట్టహాసంగా జరిగిన కృతజ్ఞత సభ





మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ,మాట్లాడుతున్న ఉర్దూ అకాడమీ రాష్ట్ర ఛైర్మెన్ నదీమ్ అహమ్మద్

**ఉరవకొండ, డిసెంబర్ 7 ప్రభాతవార్త**

రాష్ట్రంలో ముస్లీం మైనార్టీల సంక్షేమానికి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వ రరెడ్డి, ఉర్దూ అకాడమీ ఛైర్మెన్ నదీమ్ అహమ్మద్, అనంతపురం నగర మేయర్ వసీం, వక్ఫ్ బోర్డు జిల్లా ఛైర్మెన్ రిజ్వాన్, వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ తదితరులు అన్నారు. పట్టణ శివారు అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీ య రహదారికి పక్కనగల అల్ జామత్తుల్ ఇస్లామియా నూరు హుదా దారుల్ ఉలూమ్ రజయే గౌసే ఆజం మదరసాలో 20 ఏళ్ళుగా కొనసాగుతున్న తాగునీటి సమస్య మాజీ ఎమ్మెల్యే వై.విశ్వే శ్వరరెడ్డి ప్రత్యేక చొరవతో జల్ జీవన్ మిషన్ ద్వారా 3 లక్షల రూపాయల వ్యయంతో ప్రత్యేక పైప్‌లైన్, కళాయిలు వేయడం ద్వారా పరిష్కారమైన సందర్భంగా వై.విశ్వేశ్వ రరెడ్డికు కృతజ్ఞతల సభ గురువారం అట్టహాసంగా జరుగగా వారు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా జరిగిన సభలో వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ తనకు విద్యార్థి దశ నుండే ముస్లీంలతో ప్రత్యేక అనుబంధం కొనసాగుతూ వస్తోందన్నారు. ఎందరో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతున్న మదరసాకు తాగునీరు అందించడం తన బాధ్యతగా భావించడం జరిగిందన్నారు. నియోజక వర్గం లో తాగునీటి సమస్య పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకొంటున్నామని ఇందుకోసం ఇప్ప టికే టెండర్లు కూడా పూర్తీ అయ్యాయన్నారు. పట్టణంలో షాదీఖానా పూర్తీకు 50 లక్షల రూపాయలు, చర్చీకు 40 లక్షల రూపాయలు నిధులు ఇవ్వాలని ఇదివరకే సంబంధిత అధికారుల ద్వారా ప్రభుత్వ పెద్దల ను కోరడం జరిగిం దన్నారు. దివంగత సీయం వై.ఎస్.రాజశేఖరరెడ్డి ముస్లీం కు 4 శాతం రిజర్వేషన్లు కల్పించారని ఆయన తనయుడైన ముఖ్యమ ంత్రి వై.ఎస్.జగన్మో హన్‌రెడ్డి ముస్లీంలకు ఉప ముఖ్యమంత్రి, మండలి డిప్యూటీ ఛైర్మెన్ పదవులు ఇవ్వడమే కాకుండా మరికొందరికి వివిధ పదువు లను అప్పగించారన్నారు. గడిచిన నాలుగున్న రేళ్లలో ముస్లీంల సంక్షేమానికి 23వేల కోట్ల రూపాయల వరకు ఖర్చు పెట్టారని ఆయన్ను మరోమారు ఆశీర్వ దించాలని పిలుపుని చ్చారు. నదీమ్ అహమ్మద్ మాట్లాడుతూ సీయం జగన్ ముస్లీంలకు 11 కార్పొరేషన్ల పదవులు అప్పగి ంచారని వైసీపీ నేడు ముస్లీం నాయకులను తయారుచేసే యూని వర్సిటీగా పనిచేస్తోందన్నారు. ముస్లీంలు ఎస్సీ, ఎస్టీల కంటే ఎంతో దుర్భరమైన పరిస్థితుల్లో ఉన్నారని రాష్ట్రానికి జగన్ సీయం అయ్యాక వివిధ సంక్షేమ పథకాలు, ప్రో త్సాహం ద్వారా అభివృద్ధి చెందుతున్నారన్నారు. కార్యక్రమం చివర్లో ఎమ్మె ల్సీ వై.శివ రామిరెడ్డి సతీమణి వై.ఉమాదేవమ్మ హఠాన్మరణంపై ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్ర మంలో మత పెద్ద ఖతిబ్‌సాబ్, వక్ఫ్ బోర్డు జిల్లా జాయింట్ సెక్రెటరీ ఖాజా, ఎంపీపీ యం.నర సింహులు, జెడ్పీటీసీ ఏ.సి. పార్వతమ్మ, సర్పంచ్ మీనుగ లలిత, ఉప సర్పంచ్ జి.వన్న ప్ప, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, ఎంబీసీ కారొ ్పరేషన్ డైరెక్టర్ జోగి వెంకటేష్, పీఏసీఎస్ ఛైర్మెన్ వడ్ల షేక్షావలి, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి.యం. ఎస్.మీరా న్‌బాషా, మండల కో ఆప్షన్ సభ్యుడు పామిడి సలీమ్, వైసీపీ బీసీ, పంచాయతీరాజ్ విభాగాల అధ్యక్షులు సి.పి.వీరన్న, యం.బసవ రాజు, వైసీపీ పట్టణ అధ్యక్షులు ఏ.సి.ఎర్రిస్వామి, మండల సమన్వయకర్త మూలగి రిపల్లి ఓబన్న, మదరసా ప్రతినిధులు ఇక్బాల్, మౌలానా ఖాదర్, అబుసాలె హ, బేల్దార్ జిలాన్, బాబా, ఉరవకొండ ఖాజీలు అబ్దుల్ హై, పామిడి అజీమ్, వజ్రకరూరు ఖాజీ చాంద్‌బాషా, ఉరవకొండ, వజ్రకరూరు జేసీఎస్ కన్వీనర్లు బి.ఆసీఫ్, ఉస్మా న్, ఆర్‌ఎంఎం అధ్యక్షులు రహంతుల్లా, వైసీపీ ముస్లీం మైనార్టీ నాయకులు వడ్ల సలీమ్, ఎం.ఎ.జిలాన్, వన్నూం సాబ్, మద్దికెర అన్వర్, అయ్యూర్ దాదు, సాధిక్, పామిడి నూర్, బెలగల్ షమ్ము, జాఫర్, రఫీక్, తాజు, తన్వీర్, తాషా ఖాదర్, ముల్లా జిలాన్, రఫీక్ షేక్షా, ఇర్ఫాన్, శంషుద్దీన్, శర్మస్ తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది సంక్షేమం కోసం కలసికట్టుగా పని చేద్దాం

- జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి



మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి



హాజరైన పోలీస్ అధికారులు, సంఘాల ప్రతినిధులు

**పుట్టపర్తి, డిసెంబర్ 07, ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లాలో పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం కలసికట్టుగా పని చేద్దామని జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి సూచి ంచారు. గురువారం సాయంత్రం జిల్లా పోలీస్ కార్యాల యం లోని తన ఛాంబర్ నందు ఎస్‌పి పోలీసు అధికారులు, పోలీసు అధికారుల సంఘాల ప్రతినిధులతో వెల్ఫేర్ కమిటీ సమావేశం నిర్వహజంచారు. ప్రస్తుతం కొత్తజిల్లాలో పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యుల సంక్షే మం కోసం అమలుచేస్తున్న కార్యక్రమాల నిర్వహణ, పోలీస్ సిబ్బంది పెండింగ్ బకాయిలు, అందాల్సి న ప్రయోజనాలు తదితర అంశాలపై స మీక్ష నిర్వహించారు. మౌళిక సదుపాయాలు, విద్య, ఆరోగ్యం, విధులు తది తర అంశాల పరంగా చేపట్టాల్సి న సంక్షేమ చర్యలను అందరినీ సమన్వ యం చేసుకుంటూ సమిష్టిగా ముందు కెళ్ళాలన్నారు. ఈ సమావేశంలో అడ ినపు ఎస్‌పి ఎన్. విష్ణు, ఎఓ సుజాత, వెల్ఫేర్ ఆర్ఐ రాజశేఖర్ రెడ్డి, జిల్లా పోలీస్ అధికారుల సంఘం ప్రతినిధులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్ రెడ్డి, తేజ్‌పాల్, గాండ్ల హరినాథ్, దాదాపీర్, సరోజ, ఎస్‌బి సిసి రాఘవేంద్ర, ఆర్ఐలు టైటాస్, నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

## - జిల్లా వ్యవసాయ అధికారి యు.ఉమామహేశ్వరమ్మ



నృత్యం చేస్తున్న కెజిబివి విద్యార్థిని



మెడికల్ కిట్‌ను అందిస్తున్న తహశీల్దారు ఈశ్వరమ్మ



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి ఉమా మహేశ్వరమ్మ

శింగనమల, డిసెంబర్ 7 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజ లంద రూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి యు.ఉమా మహేశ్వరమ్మ అ న్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన వికసిత్‌భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిఎం కిసాన్ మట్టి నమూనా పరీక్ష ఫలితాలు, ఎరువుల రాయితీ, నానో యూరి యా, ప్రకృతి వ్యవసాయం తదితర విషయాలపై ప్రజలకు అవగా హన కల్పించారు. అనంతరం డ్రోన్ ద్వారా ఎరువుల పిచికారిని డెమో ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం కొందరికి మెడికల్ కిట్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ఈశ్వరమ్మ, ఎంఇఓ-2 శివప్ర సాద్, కెనరా బ్యాంకు మేనేజర్ రమేష్, డాక్టర్ శంకర్‌నాయక్, ఏఓ అన్వేష్ కుమార్, ఏపిఓ సావిత్రి, ఎంపిడిఓ కార్యాలయం సూపరింటెండెంట్ సత్య నారాయణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ధన లక్ష్మి, పంచాయితీ కార్యదర్శిలు రామాంజి నేయులు, ఓబిరెడ్డి, రామాంజిలు, మహిళా పోలీస్ హరిత, ఇంజి నీరింగ్ అసిస్టెంట్ జయత్రి, సోషల్ వెల్ఫేర్ అధికారి నాగేంద్ర, ఎఎన్ఎం శైలజా, ఎంపిఇఓ ఉమా, అంగన్వాడీ కార్యకర్తలు భారతి, ప్రమీళ, నాగరత్నమ్మ, ఆదిలక్ష్మి, రుషింగమ్మ, రామాంజినమ్మ, రుషింగమ్మ, కెజిబివి సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# గడప గడప రూ.20 లక్షల నిధులతో డ్రైనేజీ కాలువలు ఏర్పాటు

## రూ.20లక్షలు ఎన్ఆర్‌జిఫ్,రూ.10 లక్షలు పంచాయితీ నిధులతో సిసి రోడ్లు ఏర్పాటు, కన్వీనర్,సర్పంచ్,ఎంపిటిసిలు,ఉప సర్పంచ్,నాయకులు

అనంతపురం రూరల్, డిసెంబర్ 07 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కందుకూరు గ్రామంలో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయి. అభివృద్ధి పనులో భాగంగా కందుకూరు పంచాయితీలో రూ.20 లక్షల గడప గడప నిధులతో డ్రైనేజీ కాలువలు నిర్మాణ పనులు, అదే విధంగా రూ.20 లక్షల ఎన్ఆర్‌జీఫ్ నిధులు,రూ.10 లక్షలు పంచాయితీ సిసి రోడ్లు, మొత్తం 50 లక్షల నిధులతో గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయడం జరిగిందని మండల కన్వీనర్ గోవింద్‌రెడ్డి, సర్పంచ్ ప్రశాంత్‌కుమార్,ఎంపిటిసి రాగే రేవతి పెద్దప్ప,ఉప సర్పంచ్ ఓబి లేసు, బిలింగమయ్యలు వైకాపా నాయకులు కార్యకర్తలతో కలిసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి పంచాయితీలో సిసి రోడ్లు,డ్రైనేజీ కాలువలు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాప్తాడు ఎమ్మెల్యే తోపు దుర్తి ప్రకాష్‌రెడ్డి సహాయ సహకారాలతో కందుకూరు గ్రామ అభివృద్దే ధ్యేయంగా పని చేసి పంచాయితీలో సిసి రోడ్లు, డ్రైపేజీ కాలువలు ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు ఎటువంటీ ఇబ్బందులు కలుగ కుండా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి బాటలో నడిపించడం జరు గుతుందన్నారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే సహాయ సహక రాలతో గ్రామాన్ని మరింత అభివృద్ధి బాటలో ముందుకు తీసుకపోవడానికి కృషి చేస్తామన్నారు.



డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయిస్తున్న వైకాపా నాయకుడు బి.లింగ మయ్య

# విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

రాప్తాడు, డిసెంబర్ 7 ప్రభాతవార్త

రాప్తాడు మండల పరిధిలోని హంపాపురం సమీపాన ఉన్న శ్రీ వేంకటేశ్వర ఇన్స్‌ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో గురువారం మహిళా సాధికారతా విభాగం ఆధ్వర్యంలో మహిళలకే, విద్యార్థులకి ఆరోగ్యం ఆవస్యకత మీద అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల కరస్పాండెంట్ వి.బి. ఆర్.శర్మ, వైస్ చైర్మన్ వెన్నపూస రవీంద్రారెడ్డి, చైర్మన్ బివి.కృష్ణారెడ్డి తెలిపారు. కళాశాల ఎండి వెన్నపూస రమాకాంత్‌రెడ్డి, కళాశాల సిఈఓ ఆనంద కుమార్, ప్రిన్సిపాల్ డా.టి.సూర్యశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖ వైద్యనిపుణురాలు డాక్టర్ చవ్వా బిందు రెడ్డి, డాక్టర్ గీతా దేవినేని, డాక్టర్ అకిథ సలహాలు సూచనలు అందించ డం జరిగిందని తెలిపారు. అదే విధ ంగా కళాశాలలో విద్యార్థిని విద్యా ర్థులకు ఆరోగ్య పరీక్షలు చేశారు. పరి సరాల పరివుభ్రత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఈవెంట్ విభాగం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్యం ఆవస్యకత మీద అవగాహణ కల్పిస్తున్న దృశ్యం

# గుమ్మేపల్లిలో వికసిత్‌భారత్ సంకల్ప యాత్ర

శింగనమల, డిసెంబర్ 7 ప్రభాతవార్త

మండల పరిధిలోని గుమ్మేపల్లి గ్రామ పంచాయితీలో గురువారం వికసిత్‌భారత్ సంకల్ప యాత్ర గ్రామ సర్పంచు దేగల లలితమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న 17 సంక్షేమ పథకాలను ఆమె ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శివ ప్రసాద్; అనంతపురం తెలుగుదేశంపార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, కెనరా బ్యాంకు మేనేజర్ రమేష్, శంకర్‌నాయక్, ఏపిఓ శ్రీదేవి, పంచాయితీ కార్యదర్శిలు మహ్మద్ రఫి, నాగరాజు, రామాంజినేయులు, ఓ బిరెడ్డి, రామాంజులు, ఉపాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, రవినాయక్, గ్రామస్తులు దేగల శ్రీనివాసులు, ఓబులపతి, రామదా సురెడ్డి, ఆదిరెడ్డి, శేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఈఓ శివప్రసాద్

# సాయుధ దళాల పతాక దినోత్సవం నిధికి విరాళం

శింగనమల, డిసెంబర్ 7 ప్రభాతవార్త

సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి గురువారం ఇన్‌చార్జ్ కలెక్టర్ కేతన్‌గార్గ్ ఆధ్వర్యంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు రూ. 20వేలు విరాళంగా అందిం చారు. ఈసందర్భంగా ఇన్‌చార్జ్ కలెక్టర్ కేతన్‌గార్గ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ దేశ భక్తిని పెంపొందించుకోవాలి, యువత దేశ సేవ చేసే భావంతో ముందుకు పోవాలి. దేశ సేవ చేసే సాయుధ దళాల సంక్షేమం కోసం విరాళాలు అందజేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న దండు శ్రీనివాసులు

# ఈడిగ సమాజం ప్రజల సంక్షేమానికి అభివృద్ధి సంస్థకు నిధులు మంజూరు చేయండి

## - ఈనెల 10వ తేదీన గంగావతిలో ఉపవాసదీక్ష.... ప్రణవానందస్వామిజీ

బళ్లారి, డిసెంబర్07, ప్రభాతవార్త; రాష్ట్రంలో అసంఖ్యాకంగా ఈడిగ సమాజానికి చెందిన ప్రజలు సుమారు 70 లక్షల మంది వరకు ఉన్నారని, వారి అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని, రాష్ట్ర ప్రభుత్వం ఈడిగ సమాజం ప్రజల అభివృద్ధికై ఏర్పాటు చేసిన నారాయణగురు సంస్థకు నిధులు విడుదల చేయాలని, లేనిపక్షంలో ఈనెల 10వ తేదీన నిరాహారదీక్ష జరుపుతామని, ఆర్య ఈడిగ మహాజన సమాజం ప్రణవానంద స్వామిజీ తెలిపారు. బళ్లారి పత్రికాభవన్‌లో గురువారంనాడు విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన ఎన్నో రోజులుగా సమాజం ప్రజలు డిమాండ్ చేస్తుండగా గత ప్రభుత్వం బ్రహ్మశ్రీనారాయణగురు అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసింది. అయితే ఇందుకు అవసరమైన నిధులు విడుదల చేయలేదని, రాష్ట్రంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని ఆరోపించారు. రాష్ట్రంలో ఈడిగ, బిల్లవ, నామదారి తదితర పేర్లతో ఈడిగ సమాజం కులజాతులకు చెందిన ప్రజలు 70 లక్షల మంది దాకా ఉన్నారని, అనాదిగా ఈడిగ సమాజం ప్రజలు కులవృత్తిగా కల్లు, సారాయి ఉత్పాదన, అమ్మకం చేసి జీవనం సాగించేవారు. అయితే ప్రభుత్వం సారాయి, కల్లు విక్రయాలు నిషేధించింది. కులవృత్తిని రద్దు చేసిన ప్రభుత్వం తమ కులం ప్రజలకు ప్రత్యామ్నాయ ఉద్యోగ, ఉపాధి కల్పించకుండా అన్యాయం చేసిందని, ఈ నేపథ్యంలో ప్రభుత్వం కులశాస్త్రీయ అధ్యయనం జరపాలని డిమాండ్ చేశారు. లిక్కర్ షాపులకు లైసెన్సు ఇచ్చే సందర్భంలో 15 శాతం ఈడిగ సమాజానికి చెందిన ప్రజలకు ఇవ్వాలని నారాయణగురు అభివృద్ధి సంస్థకు రూ.500 కోట్లు నిధులు కేటాయించాలని, తమ ఈడిగ సమాజాన్ని ఎస్టీవర్గాల జాబితాలోకి చేర్చాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బి.కె.హరిప్రసాద్‌ను అలక్ష్యం చేయడం సరికాదని, ఆయనను గౌరవభావంతో చూడాలని, ఆయనకు తగిన ఉన్నత పదవి ఇవ్వాల్సిన ఆవశ్యకత ఉన్నదన్నారు. తమ డిమాండ్ల పరిష్కా రానికై ఈనెల 10వ తేదీన కొప్ప ళ జిల్లా గంగావతిలో ఒకరోజు దీక్ష చేపడుతున్నట్లు పేర్కొన్నా రు. డిమాండ్లకు ప్రభుత్వం స్పందించని పక్షంలో వచ్చే మార్చిలో కర్ణాటకలోని బసవ కళ్యాణ నుంచి బెంగళూరుకు పాదయాత్రకు చేపడతామని హెచ్చరించారు. సమాజం నాయ కులు ఈ.శివన్న, ఎంహెచ్ శ్రీనాథ్, ఇ.క్రిష్ణమూర్తి, శ్రీనివాస్, దయానంద్, నాగరాజ్, లక్ష్మిరెడ్డి, రాకేష్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఈడిగ సమాజం పీఠాధిపతి ప్రణవానందస్వామిజీ

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే




ఎమ్మెల్యే పివి.సిద్దారెడ్డిని సన్మానిస్తున్న జి-సేవా సభ్యులు

కదిరి టౌన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త

పట్టణంలోని సైదాపురం జోర్డన్ బ్లెస్సింగ్ చర్చిలో గురువారం ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జీసెస్ ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఆయుఆరోగ్యాలతో జీవించాలని కోరుతున్నామన్నారు. ఈ సందర్భంగా జి సేవా సభ్యులకు రూ.50వేలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే పివి.సిద్దారెడ్డిని సభ్యులు ఘనంగా సత్కరించారు.

# ఓటర్ నమోదులో పారదర్శకంగా చేపట్టాలి

## - మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి



ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న పల్లె

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 7, ప్రభాతవార్త : ఓటర్ నమోదు, తొలగింపులపైపారదర్శకంగా వ్యవహరించాలని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి బిఎల్వోలకు సూచించారు. గురువారం మండలంలోని డబురువారిపల్లి సచివాలయంలో ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఖచ్చితమైన సమాచారం ఆధారంగానే ఓటరు డిలీషన్ చేపట్టాలన్నారు. తొలగింపులు నమోదుకు సంబంధించిన వివరాలు అడిగితెలుసుకున్నారు. పల్లె వెంట కన్వీనర్ జయచంద్ర, టిడిపి డాక్టర్ జాకీర్, బడిశం రామాంజినేయులు, చంద్రశేఖర్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయం

## - వైసిపి పట్టణాధ్యక్షులు జావిద్‌ఖాద్రీ



కార్యక్రమంలో పాల్గొన్న జావిద్‌ఖాద్రీ

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమమే ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని వైసిపి తాడిపత్రి పట్టణాధ్యక్షులు జావిద్‌ఖాద్రీ పే ర్కొన్నారు. పట్టణంలోని భగత్ సింగ్‌నగర్ లోని సచివాల యం లో గురువారం ఆంధ్రప్ర దేశ్‌కు జగనే ఎందుకు కావాలని కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం పరిధిలో లబ్దిదారులకు 14,40, 44,937 రూపాయలు ప్రత్యక్షంగా, పరోక్షంగా 9,08,69,930 రూపా యలు మొత్తం 23, 49,14,867 రూ పాయల లబ్ది చేకూరింద న్నారు. సంక్షేమ ఫలాలు నేరుగా ప్రజల వద్దకే చేరు వేస్తున్న ఏకైక నాయకుడు మన జగనన్న అని ఆయన తెలియచేశారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని గెలిపిం చుకుందామని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బాబయ్య, సూరి, భరత్, కేశవ, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కొనగుంటపల్లిలో పర్యటించిన కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి



పథకాలను వివరిస్తున్న సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిరూరల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త

మండలంలోని కొనగుంటపల్లి గ్రామంలో గురువారం యువ నాయకులు కేతిరెడ్డి సాయిప్ర తాప్‌రెడ్డి పర్యటించారు. ఈ సం దర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమపథకాల లబ్దిని వివరించడంతో పాటు ప్రజల యోగక్షేమాలు, వారి సమస్యల ను అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెలా ఫిం చన్లు అందుతున్నాయా అని వృద్ధులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. రానున న్న ఎన్నికల్లో మరోమారు వైసిపిని గెలిపిం చాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పంట నమోదు చేసుకోండి

పుట్లూరు, డిసెంబర్ 7 ప్రభాతవార్త

మండలంలో రబీ 2023లో రైతులు సాగు చేసిన పంటలను ఈ క్రాప్ ద్వారా పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కాత్యా యిని తెలియచేశారు. పొలం పాసుపుస్తకం, ఆధార్ పత్రాలతో సంబంధిత గ్రామ వ్యవసాయ, ఉద్యాన అసిస్టెంట్‌ను సంప్రదించి రబీ పంట నమోదు చేసుకోవాలన్నారు. రబీ 2023-24లో సాగు చేసిన ప్రతి ఎకరా ప్రతి పంట తప్పనిసరిగా ఈ క్రాప్‌లో నమోదు చేయాలని మండలంలోని అన్ని గ్రామ వ్యవసాయ, ఉద్యాన విస్తరణ అధికారులకు సూచించారు.

# భూసార పరీక్ష ఫలితాలపై రైతులకు శిక్షణ



రైతులకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

పుట్లూరు, డిసెంబర్ 7 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఆర్‌బికె కేంద్రంలో భూసార పరీక్ష ఫలితాలపై రైతులకు గురువా రం శిక్షణ ఇచ్చారు. ఇందులో భాగంగా వ్యవసాయాధికారులు ఎంసి మద్దిలేటి, శైలజకుమారి, కాత్యాయినిలు మట్టి నమూనా సేకరణ విధానం, వాటి ఫలితాల ఆధారంగా పంటల వారిగీ ఎరువుల వాడకం, నానో యూరియా గురించి రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భూసార పరీక్ష పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం సందర్భంగా యాడికిలో సంబరాలు

యాడికి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

తెలంగాణ ముఖ్య మ ంత్రిగా రేవం త్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన సందర్బ ంగా ఆయన అభిమాని కడ్డీల నాగేంద్ర బాణ సంచా పేల్చి సంబరాలు చేశా రు. అనంతరం ఎన్‌టిఆర్ విగ్రహా నికి పాలాభిషేకం చేశారు. రేవంత్‌రెడ్డి గతంలో తెలుగు దేశం పార్టీలో వున్నపటి నుండి ఆయనపై వున్న అభిమానంతో సంబరాలు చేసినట్లు తెలిపారు. రేవంత్‌రెడ్డి చంద్రబాబునాయుడు ఆశయాలతో ఆయన అడ ుగు జాడల్లో నడిచి స్వయం కృషితో ముఖ్యమంత్రి అవడం సంతోషంగా వుందని ఆయన పేర్కొన్నారు.



ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కడ్డీల నాగేంద్ర

# రహదారుల భద్రతపై డ్రైవర్లకు అవగాహన



డ్రైవర్లకు సూచనలు ఇస్తున్న ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి

యాడికి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశస్వామి ఆలయం సమీ పంలో గురువారం రోడ్డు ప్రమా దాల నివారణ చర్యల్లో భాగంగా ఆటో, ట్యాక్సీ డ్రైవర్లకు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి కౌన్సెలింగ్ నిర్వహించి పలు సూచనలు, సల హాలు ఇచ్చారు. ఆటోలో పరిమి తికి మించి ప్రయాణీకులను ఎక్కించుకో రాదని, డ్రైవర్ సీట్ పక్కన అదన ంగా వున్న సీట్లను తొలగించాలని, ఓవర్ స్పీడ్‌తో వెళ్లరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అందరూ లైసెన్స్‌లు, ఇన్సూరెన్స్ సర్టిఫికెట్లు కలిగి వుండాలన్నారు. ఓవర్‌లోడుతో ప్రయాణం చేయరాదన్నారు. డ్రైవర్లు తప్పకుండా రహదారి భద్రత నియమాలు తప్పకుండా పాటించాలని ఎస్ఐ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ వెంకటేష్, డ్రైవర్లు పాల్గొన్నారు.

# శ్రీకాశిరెడ్డినాయన ఆరాధనను జయప్రదం చేయండి

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త

శ్రీకాశిరెడ్డినాయన ఆరాధనను జయప్రదం చేయాలని పట్టణంలోని యల్లనూరు రోడ్డులో వున్న శ్రీచౌడేశ్వరిగుడి ఎదురుగా జయ నగర్‌కాలనీలోని శ్రీకాశిరెడ్డి నాయన ఆశ్రమ నిర్వా హకులు శ్రీనాథ్‌రెడ్డి, అరుణలు తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 26,27 తేదీల్లో శ్రీకాశిరెడ్డి నాయన జయంతి సందర్భంగా ఆరాధన, ఊరేగింపు, భజన కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని నిర్వాహకులు తెలియచేశారు.




మాట్లాడుతున్న నిర్వాహకులు

# నేడు పెద్దపేటలో శ్రీకోదండరామస్వామి ఆలయం ప్రారంభోత్సవం

యాడికి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

మండలంలోని పెద్దపేట గ్రామంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు శ్రీకోదండరామస్వామి ఆలయాన్ని ప్రారంభించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ప్రత్యేక పూజల అనంతరం సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి సహిత విగ్రహప్రతిష్ఠ, నాగదేవతల విగ్రహప్రతిష్ఠ కార్యక్రమం జరుగుతుందన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# నేడు జగనన్నకు చెబుదాం

పుట్లూరు, డిసెంబర్ 7 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్‌లో ఉదయం 9.30 గంటలకు జిల్లా కలెక్టర్, జిల్లా స్థాయి అధికారులతో మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తహశీల్దార్ మోహన్‌కుమార్ తెలిపారు. కావునా మండల ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షుల నియామకం



పట్టణ, మండల అధ్యక్షులను సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కదిరి టౌన్, డిసెంబర్ 07 ప్రనభాతవార్త

పట్టణంలో గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శానవాజ్ కార్యాలయంలో పట్టణ, మండల అధ్యక్షులను నియమించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ రంగన అశ్వర్థనారాయణ పాల్గొని, పలు సూచనలు, సలహాలు అందజేశారు. పట్టణ అధ్యక్షులు అష్రాఫ్, తనకల్లు మండలానికి పారేష్, కదిరి రూరల్-నాగేంద్ర యాదవ్, తలుపుల అబ్దుల్ మునాఫ్, నల్లచెరువు అంజినప్ప, గాండ్లపెంట రమేష్‌నాయుడు తదితరులను అధ్యక్షులుగా ప్రకటించినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహరాలపై అవగాహన



బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తున్న రెడ్స్ సంస్థ సిబ్బంది

నంబులపూలకుంట, డిసెంబర్ 7, ప్రభాతవార్త:

మండల పరిధిలోని మేకల చెరువు పంఛాయతీలోని అరవవాండ్లపల్లి గ్రామంలో రెడ్స్‌సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై గ్రామ ప్రజలకు అవగాహన కార్య క్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రెడ్స్ సంస్థ ప్రతినిధులు పాటూరి రవీంద్ర, మహిళా పోలీస్ అరుణలు బాల్య వివాహాలతో జరుగే అనర్థాల గురించి వివరించి మండలంలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు మీకు తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నెంబర్‌కు సమాచారం అందజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని రెడ్స్ సంస్థ వారు తెలియజేశారు.

# దొడ్డిదారిన జిల్లా వ్యవసాయ మోటార్లుకు మీటర్లు

## - సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్

అనంతపురం క్లాక్‌టవర్, డిసెంబర్ 7, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ విద్యుత్ చట్టంలో భాగంగా వ్యవసాయ మోటర్లకు మీపెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందని సిపిఎం జిల్లా కమిటి తెలిపింది. మీటర్లు పెట్టడంపై రైతుల్లో వ్యతిరేకత రావడంతో తాత్కాకంగా వెనక్కు తగ్గిన రాష్ట్ర ప్రభుత్వం దొడ్డిదారిన అమలుకు సిద్ధమైందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ విమర్శించారు. సత్యసాయి జిల్లాలో మారుమూల మండలాలైన మడకశిర, అగళి ప్రాంతాల్లో రైతులకు మాయమాటలు చెబుతూ మోటర్లకు మీటర్లు పెడుతున్నారు. అనంతపురం జిల్లాలోని కణేకల్లు, గార్లదిన్నె మండలాల్లో విద్యుత్ సబ్సిడీ గురించి ఏఈలు ప్రచారం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 3 లక్షల 76 వేల వ్యవసాయ మోటర్లు ఉన్నాయి. ఈ మోటర్ల ప్రతి హెచ్‌పి (హార్స్ ఫవర్)కి రూ.1600లు రైతు ఖాతాలకు జమచేస్తామని, ఈ డబ్బు రైతుల నుండి విద్యుత్ సంస్థలకు జమ అవుతుందని అధికారులు చెప్పడం రైతులను దగా చేయడమే నన్నారు. సబ్సిడీ మొత్తాన్ని చెబుతూ రైతుల నుండి అధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ నెంబర్లు జిల్లా విద్యుత్ అధికారులు సేకరిస్తున్నారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు పెట్టేందుకు దొడ్డి దారిని ప్రయత్నించడం రైతులను మోసం చేయడమే. ఒక రైతుకు ఎన్ని బోర్లు ఉన్న, ఎన్ని హెచ్‌పిల కరెంటు వాడుతున్న అన్నింటికీ సబ్సిడీ ఇస్తామని విద్యుత్ అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం వ్యవసాయానికి ఖర్చు అవుతున్న విద్యుత్‌కు ప్రభుత్వం అయా సంస్థలకు బిల్లులు చెల్లిస్తుంది. ఈ పద్ధతిని మార్చాల్సిన అవసరం ఏమి వచ్చిందని ప్రశ్నించారు. రైతులపైన అదనపు భారం పడదని అధికారులు చెబుతున్నారు. అదే నిజమైత్ర రైతుల ఖాతాలకు సబ్సిడీ ఎందుకు వేస్తున్నారు. ఏ కారణంతో నైనా సబ్సిడీ మొత్తాన్ని ప్రభుత్వం రైతులకు జమ చేయకపోతే విద్యుత్‌కు అంతరాయం లేకుండా సప్లయ్ చేస్తామని విద్యుత్ సంస్థలు హామీ ఇవ్వడం లేదు. విద్యుత్ సబ్సిడీ విధానాన్ని హడావుడిగా అమలు చేయడం వెనుక తక్షణం రానున్న ఎన్నికల్లో లబ్ధి పొందడానికి, రానున్న కాలంలో మోటర్లకు మీటర్లు పెట్టడానికి ప్రభుత్వం వేసిన ఎత్తుగడ, సబ్సీడీ ఆశా చూపి రైతుల నుండి ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ సేకరించ దాన్ని తక్షణం ఉపసంహరించాలని ఆయన డిమాండ్ చేశారు. దొడ్డిదారిన మీటర్లు పెట్టే విధానాన్ని రైతుల వ్యతిరేకించాలని సిపిఎం పిలుపు నిచ్చింది.


వి.రాంభూపాల్, సిపిఎం జిల్లా కార్యదర్శి

# 10 రోజుల్లోనే సమస్యకు పరిష్కారం

## - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల, డిసెంబర్ 7 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆనంద రావు పేట గ్రామంలో గత నెల 26వ తేదిన గడపగడపకు మ న ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి దృష్టికి ఆనందరావు పేట గ్రామస్తులు డ్రైనేజీ, తాగునీటి సమస్యను తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే పది రోజుల్లోనే సమస్యను పరిష్కరిం చారు. దాదాపు గురువారం 23 లక్షలతో రెండు పనులను చేపట్టారు.


పైప్‌లైన్ తొగుతున్న దృశ్యం


కొత్త మోటారు బిగిస్తున్న అధికారులు

# పోలీసు సిబ్బంది సంక్షేమానికి సమిష్టిగా పని చేద్దాం

## జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్



మాట్లాడుతున్న ఎస్పీ అన్బురాజన్

అనంతపురం, డిసెంబరు 7, ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా పోలీసు సిబ్బం ది సంక్షేమం కోసం సమిష్టిగా పని చేద్దామని జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ సూచించారు. గురు వారం తనఛాంబరులో పోలీసు అధికారులు, పోలీసు అధికారుల సంఘం ప్రతినిధులతో వెల్ఫేర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం జిల్లాలో పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న కార్యక్రమాల నిర్వహ ణపై సమీక్ష చేశారు. ఆరోగ్య, విద్య, విధులు తదితర అంశాలపరంగా చేపట్టా ల్సిన సంక్షేమ చర్యలను అందర్ని సమన్వయం చేసుకుని ముందుకెళ్లాలని అ న్నారు. ఈ సమావేశంలో ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజు, ఆర్ఐలు హరికృష్ణ, రాముడు, జిల్లా పోలీసు కార్యాలయ పరిపాలనాధికారి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎఎస్ఐగా పదోన్నతి కల్పించిన ఎస్పీకి కృతజ్ఞతలు



పదోన్నతి పొందిన ఎఎస్ఐతో జిల్లా ఎస్పీ అన్బురాజన్

అనంతపురం, డిసెంబరు 7, ప్రభాతవార్త ప్రతినిధి

గుంతకల్లు టుటౌన్ హెడ్ కానిస్టేబుల్ గురకాల శివప్రసాద్‌కు ఎఎస్ఐగా జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ పదోన్నతి కల్పించారు. కళ్యాణదుర్గం పట్టణ పోలీసుస్టేషన్‌కు పదోనతిపై బదిలీ చేశారు. జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్‌పాల్, శ్రీనివాసులు నాయుడు, రమణలతో కలిసి పదోన్నతి పొందిన ఎఎస్ఐ గుర కాల ప్రసాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు.

# రేషన్‌షాపుల్లో విజిలెన్స్ అధికారుల తనిఖీలు

అనంతపురం, డిసెంబరు 7, ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురం ప్రాంతీయ నిఘా, అమలు అధికారి ముని రామయ్య వారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పలు రేషన్‌షాపుల్లో విజలెన్స్ అధికారులు తనిఖీలు చేపట్టారు. పెనుకొండ మండలం గుటనఊటరు గ్రామంలో తనిఖీ చేశారు. పై రేషన్‌షాపులో పుస్తక, భౌతిక నిల్వలలో నిత్యా వసరాలు చట్టప్రకారం ఉండాల్సిన వాటికన్నా ఎక్కువ వ్యత్యా సాలను గుర్తి ంచారు. ఎక్కువ వ్యత్యా సములు ఉండుటపై భౌతిక నిల్వలను జప్తు చేసి స్థానిక రెవెన్యూ అధికా రులకు అప్పగించారు. ఈ తనిఖీలలో ఎస్ఐ శేషగిరి, ఎఇఇ ఎల్.రవీం ద్రనాథ్, సిబ్బంది, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


రేషన్‌షాపులో తనిఖీ చేపడుతున్న విజిలెన్స్ అధికారులు

# బాధితులకు రూ.3లక్షల చెక్కులు అందజేత

అనంతపురం, డిసెంబరు 7, ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లాలో ఇటీవల మృతి చెందిన ఏ.ఆర్ఎస్ఐ, ఇద్దరు కానిస్టేబుళ్ల కుటుంబాలకు అడిషనల్ కార్పస్ ఫండ్ ల కింద మొత్తం రూ.3లక్షల విలువ చేసే చెక్కులను జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ గురువారం అందజేశారు. ఏఆర్ఎస్ఐ సంఫీర్ వలి, సివిల్ కానిస్టేబుల్ ఉమేష్, ఏ.ఆర్. కానిస్టేబుల్ కిరణ్‌కుమార్‌లు రోడ్డు ప్రమాదం లో, అనారోగ్య కారణాలతో వేర్వేరుగా మృతి చెందారు. ఈ కుటుంబాలకు అడిషనల్ కార్పస్ ఫండ్ క ఇంద చెరో రూ.1లక్ష ప్రకారం మొత్తం 3 లక్షల విలువ చేసే రెండు చెక్కులను మృతుల కుటుంబాలకు అందజేశారు.


బాధితులకు చెక్కుఅందజేస్తున్న ఎస్పీ అన్బురాజన్

# ఫారం-7 ద్వారా ఓట్ల తొలగింపుకు కుట్ర

## - ఆర్డిఓకు వినతిపత్రం అందించిన టిడిపి శ్రేణులు


వినతిపత్రం అందజేస్తున్న టిడిపి నాయకులు

అనంతపురం అర్బన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త

భారీ ఎత్తున ఓట్ల తొలగింపుకు వైసీపీ నాయకులు ఫామ్-7 ద్వా రా తెరలేపారని అందుకు సంబం ధించిన పూర్తి ఆధారాలతో నాయక్ నగర్ చెందిన టిడిపి శ్రేణులు ఆర్డి ఓకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడు తూ.. ఫారం-7 ద్వారా 300 ఓ ట్ల తొలగింపు చేపట్టారని, 30 సంవత్సరాల నుంచి నివాసముంటున్న వారిని కూడా తొలగించారని పేర్కొన్నారు. దీనిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గోటపాల్, సాకే జయప్ప, ధను, రామాంజినేయులు, గంగన్న, అమర్, తిమ్మరాజు, కళ్యాణ్, సాకే తేజ, రాము, రాజు, దేవరకొండ సోము, హరీష్, రాజశేఖర్, హన్ను తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు నెలలుగా జీతాలు అందని ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు చెల్లించాలి

## - డిఇఓ నాగరాజును డిమాండ్ చేసిన యుటిఎఫ్ నాయకులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త

గుంతకల్ మున్సిపాలిటీలో ఉన్న వివిధ ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న తెలుగు పాఠశాల సహాయకులకు ఐదు మందికి నాలుగు నెలలుగా జీతాలు అందడం లేదు. అధికారులకు చాలా సార్లు విన్నవించుకున్న కూడా అటు ట్రెజరీ అధికారులు కానీ ఇటు విద్యాశాఖ అధికారులు కానీ వీరి సమస్యను పరిష్కారం చేయలేకపోవడం వలన వారికి నాలుగు నెలలుగా జతాలు అందక కుటుంబ పోషణకు సహచర ఉద్యోగుల దగ్గర అప్పులు చేసి బ్రతకవలసి వస్తోందన్నారు. ఈ పరిస్థితి రావడానికి కారకులైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమయ్య డి మాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప మాట్లాడుతూ.. విద్యా సంవ త్సరంలో పాఠశాలలకు రావలసిన నిధులు ఇంతవరకు రాకపోవడం వలన అవసరమైన ఖర్చులకు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చాలా ఇబ్బందులు పడుతూ తమ సొంత నిధుల నుంచి ఖర్చు చేస్తున్నారన్నారు. గౌరవాధ్యక్షులు రమణయ్య మాట్లాడుతూ.. పాఠశాలల విద్యుత్ బిల్లులు ప్రభుత్వమే చెల్లి స్తుందని విద్యాశాఖ మంత్రి చెప్పి యున్నారన్నారు. కానీ ఇంత వర కు బిల్లులు చెల్లించకపోగా వాటి ని ప్రధానో పాధ్యాయులు వారి సొం త నిధులతో చెల్లిస్తున్నారన్నారు. కావున పాఠశాల గ్రాం ట్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశా రు. ఈ కార్యక్రమంలో కోశాధికారి రాఘవేంద్ర, ఆడిట్ కన్వీనర్ సుబ్బరాయు డు, సీనియర్ నాయకులు మహ్మద్ జీలాన్, వివిధ మండలాల నాయకులు వీరేశ్వర, చారి శేషప్ప, గంగాధర్, గుంతకల్ మున్సిపాలిటీ నాయకులు తి మ్మారెడ్డి, డిఎల్ జ్యోతి, నిర్మల, జి.తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



డిఇఓకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# త్రివిధ దళాల సైనికుల కుటుంబాల సంక్షేమానికి సహకరించండి

## - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శ్రీసత్యసాయి జిల్లా , డిసెంబర్ 07, ప్రభాతవార్త ప్రతినిధి:

మన దేశ రక్షణలో త్రివిధదళాల సైనికులు అందిస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీయమని, వారి కుటుంబాల సక్షేమానికి ప్రతి ఒక్కరూ తమ వంతు గా సహకరించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర పి.అరుణ్‌బాబు కోరారు. గురువారం తన క్యాంప్ కార్యాలయంనందు ప్రతివిధ దళాల పతాకావిష్కరణ (ఆర్మీఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని జిల్లా సైనిక సంక్షేమ అధికారి జె.శ్రీనివాసులు కలెక్టర్ చొక్కాకు సాయుధ పతాక నమూనా స్టిక్కర్‌ను అతికిఁచారు. ఈ సందర్భంగా సైనిక సంక్షేమ నిధికి కలెక్టర్ తనవంతు విరాళాన్ని హుండీలో వేశారు. దేశ సేవలో వీరజవాను సేవలు మరువ లేని వని, మాజీ సైనికుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక నిధికి విరాళాలు అందిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. దేశంకోసం తమ ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడే సైనికుల సంక్షేమం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిబద్ధతో తోడ్పాటు అందిస్తున్నాయన్నారు. జాతీయ భద్రతకు భరోసాగా నిలిచిన సైనిక సంక్షేమ నిధికి విరాళాలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, 1949 సంవత్సరం నాటి మన దేశ రక్షణ కమిటీ త్రివిధ దళాల పతాక దినోత్సవాన్ని డిసెంబర్ 7న జరుపు కోవాలని నిర్ణయించినట్లు కలెక్టర్ గుర్తు చేశారు. ప్రజల ధన, మాన, ప్రాణాలను రక్షించడానికి సాయుధ దళాలు ముందువరుసలో ఉంటా యని, వరదలు, భూకంపాలు, ఉగ్ర వాద దాడులు తదితర విప త్కర పరిస్థితుల్లో ప్రజలను రక్షిం చడం కోసం సాయుధ దళాలు ఎదుర్కొంటున్న తీరు ఎనలేనిద న్నారు. కావున ప్రతి పౌరుడు నేతిక బాధ్యతగా స్పందించి సైనిక సంక్షేమ నిధికి ఉదారంగా విరాళాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ సైనిక ఉద్యోగ సంఘాల అధ్యక్షులు అన్వర్ బాషా కలెక్టర్ చేతుల మీదుగా సైనికుల సంక్షేమ నిధికి రూ.25,380లు అందజేశారు. వీరిని కలెక్టర్ అభినం దించారు. ఈ కార్యక్రమంలో సైనిక సంక్షేమ సంఘం ధర్మవరం అధ్యక్షులు రామిరెడ్డి, జిల్లా సైనికల్ సంక్షేమ శాఖ ఉద్యోగులు గిరీష్, బాబాఫకృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.


సైనిక సంక్షేమ నిధికి విరాళం అంది స్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

# ఉన్నతిమహిళా శక్తి ఆటో పథకంను సద్వినియోగం చేసుకోండి

శ్రీసత్యసాయి జిల్లా, డిసెంబర్ 07, ప్రభాతవార్త ప్రతినిధి:

వెలుగు సంఘాల మహిళలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఉన్నతి మహిళా శక్తి ఆటో పథకం అనే ఒక వినూత్న పథకాన్ని ప్రవేశపెట్టారని, అందుకు అర్హులైన ఎస్‌సి, ఎస్‌టి మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు కోరారు. గురువారం ఉదయం కలెక్టరేట్ ప్రాంగణంలో డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో ఎంపికైన ఇద్దరు ఎస్‌సి మహిళలు, నలుగురు ఎస్‌టి మహిళలకు మొత్తం 6 మందికి ఆటోలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్నిజిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్‌సి, ఎస్‌టి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సున్నా వడ్డీతో ఆటో రిక్షాలను జీవనోపాధిగా సెర్ప్ ఉన్నతి విభాగం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుం దన్నారు. ఇందుక లబ్ధిదారులు దరఖాస్తు చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని, లబ్ధిదారులకు ఎటువంటి రుణభారం లేకుండా సులభతరంగా వాయి దాల రూపంలో తీసుకున్న రుణాలు చెల్లించేందుకు తమ కుటుం బాలను పోషించుకోవాల న్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మొత్తం 6 మందికి సభ్యులకు రూ. 28,00, 621లను ఈ పథకం ద్వారా ప్రభుత్వం వడ్డీ లేని రుణ సహాయం మంజూరు చేసింద న్నారు. ఇందులో ఒక్కో క్క ఆటో ఖరీదు రూ. 3,35, 119లు కాగా, అందులో సభ్యు రాలి వాటాగా రూ.3 3,629లు, అలాగే సభ్యురాలి ఉన్నతి అప్పు మొత్తం రూ.3,01, 671లు ఉటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ ఇన్‌చార్జ్ పిడి రామో మ్మహన్, ఎపిఎంలు లలిత, రామప్ప, ఎంపికైన లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.


జెండా ఊపి ఆటోలను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

# పలు కార్యక్రమాల్లో మాజీ మంత్రి పల్లె

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 7, ప్రభాతవార్త : ఓడీచెరువు మండలంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు గురువారం నిర్వహించిన శుభ కార్యక్రమాల్లో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఆయా గ్రామాల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు బాణా సంచాపేల్చి, పూలమాలలు వేసి పల్లెకు అపూర్వ స్వాగతం పలికారు. అల్లాపల్లి పంచాయితీ ఉగ్గిరెడ్డిపల్లికి చెందిన టిడిపి నాయకుడు ఓబుళేసు నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హజరై శుభాకాంక్షలు తెలియచేశారు. అదే గ్రామంలోటిడిపి నాయకుడు నరసిం హప్ప భార్య ఆనారోగ్య కారణంగా మృతి చెందడంతో కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. డబురువారిపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త అమీర్ భార్య షకీలా అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకుని భౌతిక కాయంపై పూలు మాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి కొంత మేర ఆర్థిక సాయం అందచేసి అన్ని విధాలా తాను ఉన్నానంటూ భరోసా ఇచ్చారు. అనంతరం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించి మహానాడు వేదికగా చంద్రబాబు ప్రవేశపె ట్టి మినీ మ్యానిపెస్టోను ప్రజలకు వివరించారు. టిడిపి హయాంలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగమణం వైపు పరుగులు పెట్టిందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడి రాష్ట్రం అభివృద్ధివైపు దూసుకుపోతుందన్నారు. పల్లె వెంట కన్వీనర్ జయచంద్ర, టిడిపి నాయకులు ఆర్ఎంపి క్రిష్ణమూర్తి, హనుమంతరెడ్డి, శివారెడ్డి, టిడిపి డాక్టర్ జాకీర్, బడిశం రామాంజినేయులు, చంద్రశేఖర్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.


గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న పల్లె

# వివక్షతకు తావు లేకుండా సంక్షేమ పథకాలు - ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి

కదిరి టౌన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త

వివక్షతకు తావు లేకుండా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని బేరుపల్లి కోర్టర్స్ వార్డు సచివాలయ పరిధిలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలనే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వైకాపా అధికారంలో చేపట్టిన తర్వాత పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్రంలో అనేక రకాల సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. గతంలో అధికారంలో ఉన్న చంద్రబాబునాయుడు ప్రజా సంక్షేమాన్ని విస్మరించి అవి నీతి అక్రమాలకు పాల్పడు తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్ పర్సన్ నజి మున్నీసా సాధిక్, కౌన్సి లర్లు, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.


వైకాపా జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పివి.సిద్దారెడ్డి

# అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్షలను జయప్రదం చేయండి

కదిరి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోషియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 4వ తేది నుంచి 11వ తేది వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ఒక్క రోజు జరిగే అగ్రిగోల్డ్ బాధితుల సత్యగ్రహ దీక్షలలో భాగంగా ఈ నెల 9వ తేది శనివారం కదిరి మున్సిపల్ ఆఫీసు వద్ద జరిగే దీక్షలో కదిరి నియోజకవర్గ బాధితులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కదిరి నియోజకవర్గ అధ్యక్షులు అత్తారు మహబూబ్‌బాషా పిలుపునిచ్చారు. కదిరి సిపిఐ కార్యాలయంలో జరిగిన పత్రికా ప్రకటన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ మాట్లాడుతూ.. అగ్రిగోల్డ్ కంపెనీ జీవనోపాధి పేరుతో ఆకర్షణీతమైన పథకాల ద్వారా నిరుద్యోగ యువతను ఆకర్షించి, కొద్ది రోజులు సజావుగా లావాదేవీలు కొనసాగించి, బోర్డు తిప్పేయడంతో బాధితులు ఆత్మహత్యలు చేసుకోవడం, వలసలు వెళ్లిపోవడం, తమ స్వంత ఆస్తులు అమ్మి ఖాతాదారులకు డబ్బులు కట్టి, జీవనోపాధి కోల్పోయి రోడ్డునపడి సిపిఐ పార్టీ సహకారంతో, శ్రీముప్పాళ్ల నాగేశ్వరరావు సారథ్యంలో అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోషియేషన్‌గా ఏర్పడి, 9 సంవత్సరాలుగా పోరాటాలు సాగించి 10వేలు, 20వేలు రూపాయలు లోపు కట్టిన వారికి కొంత మ ఏరకు ఇప్పి ంచడం జరిగిందన్నారు. సిపిఐ డివిజన్ కార్యదర్శి ఇసాక్ మాట్లాడుతూ.. మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అగ్రి గోల్డ్ భాధితుల దీక్షా శిభిరానికి వచ్చి మీకు నేను ఉన్నాను.. మన ప్రభుత్వం ఏర్పడిన 6 నెలల లోపల బాధ తులందరికీ డబ్బులు చెల్లించే ఏర్పాటు చేస్తాను అని చెప్పి ఇచ్చిన హామీలను మరిచార న్నారు. గత ఎన్నికల ముందర ఇచ్చిన హామీలను కనీసం ఇప్పటికైనా వచ్చే ఎన్నిక లలోపల అగ్రిగోల్డ్ బాధితుల డబ్బులు చెల్లించి ఆదుకోవాల్సిన బాధ్యత మన రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. సిపిఐ టౌన్ సెక్రెటరీ ఎస్‌కె లియాఖత్ అలీ జాయింట్ సెక్రెటరీ ఇమ్రాన్, టౌన్ జాయింట్ సెక్రెటరీ ఆదెప్ప, జిల్లా కార్యదర్శి రమణ, ముబారక్, ఎఐఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి పవన్, ఎఐఎస్ ఎఫ్ జిల్లా జాయింట్ సెక్రెటరీ మహేంద్ర, ఇస్మాయిల్, భాస్కర్, అగ్రిగోల్డ్ బాధితులు కదిరిలో జరిగే అగ్రిగోల్డ్ బాధితుల సత్యగ్రహ దీక్ష కరపత్రాలను విడుదల చేసి ప్రతి ఒక్క అగ్రిగోల్డ్ బాధితుడు తప్పక హాజరై జయప్రదం చేయాలన్నారు.


నిరసన తెలియజేస్తున్న అగ్రిగోల్డ్ బాధితులు

# సాయంత్రం 7 దాటితే ప్రధాన రహదారి అంధకారం

## -చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

తనకల్లు, డిసెంబర్ 7, ప్రభాతవార్త:

మండలంలోని బాలసముద్రం, తనకల్లు, కొక్కంటి క్రాస్ ప్రధాన జాతీయ ప్రధాన రహదారిలోని విద్యుత్ దీపాలు చాలా రోజుల నుండి వెలగడం లేదని మండంలోని గ్రామప్రజలు వాపోతున్నారు. సంబంధితి అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్ళినా ఏ ఒక్కరూ స్పందించలేదని, మా సమస్యల వినే నాథేదే లేదని ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం 7 దాటితో జాతీయ ప్రదాన రహదారిలో విద్యుత్ దీపాలు పనిచేయకపోవడంతో అక్కడ పూర్తి చీకటిగా ఉండటంతో దొంగతనాలు జరిగే ఆస్కారం అధికంగాఉందని, అందులోనూ జాతీయ ప్రధానరహదారి కావడంతో వాహనాలు అతివేగంతో ప్రయానిస్తుంటాయని ఏ నిమిషం ఏమి జరుగుతుందో అని మండలంలోని ఇతర ప్రాం తాలకు వెళ్ళు ప్రజలు, ప్రయాణికులు బస్టాండ్ ప్రాంతంలో వేచి ఉండటం కష్టంగా ఉందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మాగోడును విని జాతీయ ప్రధాన రహదారిలో విధ్యుత్ దీపాలు మరమ్మత్తులు చేసి అంధకారంలో ఉన్న బస్టాండ్‌లో వెలుగునిం పాలని, అదేవిధంగా వాహానాల అధిక వేగంతో వెళ్తున్నాయని, వాటి వేగాన్ని నియంత్రించడానికి స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటుచేసి ప్రమాదాల భారిన నుండి మండలంలోని ప్రజలను, ప్రయాణికులను కాపాడాలన్నారు.

